అంజన్న సన్నిధిలో నిరంజన్‌రెడ్డి

బీచుపల్లి అంజన్నకు పూజలు చేస్తున్న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

ఇటిక్యాల, జూలై 31: బీచుపల్లి క్షేత్రంలోని ఆంజనేయస్వామిని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాల్మీకి పూజారులు ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

సుధీర్‌కుమార్‌కు సన్మానం

బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ నాగన్న కుమారుడు సుధీర్‌కుమార్‌ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తన స్వగృహంలో శాలువాతో సన్మానించారు. నేషనల్ ఇన్‌ఫార్మటిక్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు సన్మానించి అభినందించారు. సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, రహీం, చిట్యాల రాము, నాగేంద్రం, కవిత ఉన్నారు.

'సీఎం, డిప్యూటీ సీఎంలు క్షమాపణ చెప్పాలి'

వనపర్తి టౌన్, జూలై 31 : అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని దూషించిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ భట్టివిక్రమార్కులు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ మహిళా నాయకురాలు, మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. అసెంబ్లీలో చర్చకు సంబంధం లేకుండా వ్యక్తిగత కక్షతో అక్కలను నమ్ముకుంటే ముంచుతారని, బతుకు బస్టాండ్ అవుతుందని అనడం మహిళలందరినీ అవమానించినట్లేనని, ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సీఎం హోదాలో ఉన్న వారికి తగదని దుయ్యబట్టారు. ఎన్నో పార్టీలు మారిన సీఎం రేవంత్‌రెడ్డి సబితమ్మను విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మహిళా కంట కన్నీరు ఒలికితే రాజ్యాలే పోయాయని తస్మాత్ జాగ్రత్త అని శారద హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీలు , ప్రతి మహిళకు రూ.2500, గ్యాస్ సబ్సిడీ , యువతులకు స్కూటీలు, బాలింతలకు కేసీఆర్ కిట్లు , స్వయం ఉపాధి అవకాశాలంటూ ఓట్లు దండుకొని ఒక్క హామీ కూడా అమలుపర్చకుండా మహిళలను అవమానించిది నిజం కాదా అని ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డిని అవమానించిన సీఎం, డిప్యూటీ సీఎంలు అసెంబ్లీలో బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని శారద డిమాండ్ చేశారు. లేకపోతే మహిళల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు.

ఖాళీ ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలి

గట్టు, జూలై 31 : గ్రామాల్లో ఖాళీ ప్రదేశాలను గుర్తించి వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు ఆదేశించారు. మండలంలోని గంగిమాన్‌దొడ్డి, బస్వాపురం గ్రామాలను బుధవారం ఆయన పరిశీలించారు . ఈ సందర్భంగా నర్సరీలు, వైకుంఠధామం, పల్లెప్రకృతి, డంపింగ్ యార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామ పంచాయతీల్లోని రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య, ఎంపీవో మహేశ్, ఏపీవో స్వామి, పీఎస్‌లు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి మండలం నుంచి బస్సులు నడపాలి

● మంత్రికి లేఖ రాసిన సురవరం

అలంపూర్/ఉండవెల్లి, జూలై 31 : జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామం ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామానికి ఉమ్మడి రాష్ట్రంలో కర్నూల్ ఆర్టీసీ డిపో నుంచి బస్సులు తిప్పేవారని గుర్తు చేశారు. రాష్ట్రాలు విడిపోయాక బస్సులు తిప్పకపోవడంతో తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. కవి, రచయిత సురవరం ప్రతాపరెడ్డి స్వగ్రామమైన మానవపాడు మండలం చండూరు గ్రామం మీదుగా ఇతర ప్రాంతాలకు కూడా బస్సుల రాకపోకలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

ఆశ కార్యకర్తలను అరెస్టు చేయడం అన్యాయం

కొత్తకోట, జూలై 31 : ఆశల పోరాటం కొత్తది కాదని, గతంలో సమ్మెలు, పోరాటాలు, నిరసనలు చేశారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్ గుర్తుచేశారు. బుధవారం పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పోలీసులచే ఆశలను బెదిరించి అరెస్టు చేసిందని, మహిళలు అని చూడకుండా సాయంత్రం 6గంటల వరకు స్టేషన్‌లో ఉంచారని మండిపడ్డారు. కనీస వేతనం రూ. 18వేలు, రూ.5 లక్షల ఇన్సూరెన్స్, రిటైర్‌మెంట్ బెనిపిట్స్ ఇచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నేటికీ నేరవేర్చలేదన్నారు. గతంలో కాంగ్రెస్ నాయకులు సమ్మె కాలంలో పలు హామీలు ఇచ్చి ఇప్పుడు మొఖం చాటేశారన్నారు. సమావేశంలో రజిత, రేణుక, లక్ష్మి, చంద్రకళ, సుజాత, శ్వేత, చిన్నమ్మ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

అమరచింత, జూలై 31: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన పీడీఎస్‌యూ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం తగదని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అమరచింత పోలీసులు వెంకటేశ్‌తో పాటు మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న వంట ఏజెన్సీ సభ్యులను ముందస్తుగా అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

కొత్తకోటలో భారీ వర్షం

● చెరువులను తలపించిన రహదారులు

కొత్తకోట బస్టాండ్‌లోకి ప్రవహిస్తున్న వర్షపు నీరు

కొత్తకోట, జూలై 31 : పట్టణంలోని బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులన్నీ చెరువులను తలపించాయి. వాహనదారులు, ఇబ్బందులకు గురయ్యారు. మోకాళ్ల ఎత్తులోకి వర్షం నీరు ప్రవహించడంతో ప్రజలంతా ఎక్కడికక్కడే నిలిచిపోయ్యారు. బైక్‌లో వర్షపు నీరు చేరడంతో ఇబ్బందులకు గురయ్యారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వర్షం వస్తే ఇలా నీరు రోడ్లపైకి వచ్చి పలువురు వ్యాపారస్తులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. అరగంట పాటు వర్షం కురువడంతో వర్షపు నీరు మొత్తం బస్టాండ్‌లోకి వచ్చి చేరింది. ప్రయాణికులు కూడా ఇబ్బందులకు గురయ్యారు.

ప్రధాన కూడళ్లలో హైమాస్ట్‌లైట్లు ఏర్పాటు చేయాలి

వార్డుల సంఖ్య పెంచాలి

అయిజ, జూలై 31: అయిజ మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న 20 వార్డులను 30 వార్డులుగా పెంచేందుకు మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక తీర్మానం చేసి ఆమోదించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి కోరారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ దేవన్న, కమిషనర్ సత్యబాబుకు వినతి పత్రం అందజేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 2012లో అయిజ నగర పంచాయతీగా ఏర్పడిందని, ప్రస్తుత జనాభాను దృష్టిలో ఉంచుకుని 30 వార్డులు పెంచేందుకు అవకాశం పాలకవర్గం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, భీంసేన్‌రావు, ప్రదీప్‌కుమార్, వీరేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

వనపర్తి దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలి

● వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి
● మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
● దవాఖానలో వివిధ వార్డులు, రికార్డుల పరిశీలన

సమీకృత, వే సైడ్ మార్కెట్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, జూలై 31 : ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచడంతోపాటు 24గంటలు సేవలందించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. దవాఖానలో ఉన్న మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లల వార్డు, ప్రసూతి వార్డు, శస్త్ర చికిత్స వార్డు, ఎస్ఎన్‌సీయూ వార్డులను పరిశీలించారు. దవాఖానలో ఉన్న బెడ్స్ వివరాలు, వివిధ రకాలైన రిజిస్టర్లను పరిశీలించారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రైవేట్ దవాఖానలో కాకుండా ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవాలు అధికంగా జరిపేవిధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంవో బంగారయ్య, డాక్టర్ అరుణకుమారి, వైద్య సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ ఉన్నారు.

మార్కెట్ ఉపయోగంలోకి తేవాలి

రూ.కోట్లు వెచ్చించి అన్ని సదుపాయాలతో నిర్మించిన ఆధునిక సమీకృత మార్కెట్, వే సైడ్ మార్కెట్ భవనాలను ఉపయోగంలోకి తెచ్చేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం పెబ్బేరు రోడ్డులో 1.6ఎకరాల స్థలంలో రూ.2.80 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక వే సైడ్ మార్కెట్‌ను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. 78షాపులతో పాటు మరుగుదొడ్లు, క్యాంటిన్, తాగునీరు, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలంతో పాటు సామగ్రి సకల సదుపాయాలను ఏర్పాటు చేశారని, వాటిని ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. హోల్‌సేల్ కూరగాయలు అమ్మేవారు, రైతులు స్వయంగా పండించిన కూరగాయలు, పండ్లు అమ్ముకునే వారికి వే సైడ్ మార్కెట్‌లో ఉచితంగా షాపులు కేటాయించాలని సూచించారు. పట్టణంలో రోడ్ల పక్కన హోల్‌సేల్ కూరగాయలు అమ్ముడానికి వీలు లేదని, కూరగాయలు అమ్మే సంఘాల వారితో మాట్లాడి మార్కెట్‌కు తరలించాలని చెప్పారు. వాచ్‌మెన్‌తో పాటు ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేసేందుకు లేబర్‌ను ఏర్పాటు చేయాలని మార్కెట్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా అత్యాధునిక సమీకృత మార్కెట్ రూ.19.50కోట్ల వ్యయంతో 2.4 ఎకరాల స్థలంలో నిర్మించిన మార్కెట్ భవనాన్ని వారు సందర్శించారు. కూరగాయలు, పళ్లు హోల్‌సేల్‌గా అమ్మే వ్యాపారులకు ఈ షాపులు ఉచితంగా కేటాయించాలని అధికారులను ఆదేశించారు. చికెన్, మటన్ వ్యాపారస్తులు బయట రోడ్లమీద అమ్ముకోకుండా సమీకృత మార్కెట్‌లో సదుపాయాలతో నిర్మించిన షాపులను కేటాయించాలని సూచించారు. దాదాపు 81 షాపులు అందుబాటులో ఉన్నాయని, మార్కెట విలువ ఆధారంగా ఆయా వ్యాపారాలు చేసేందుకు షాపులు అగ్రిమెంట్ చేసుకొని కేటాయించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆసక్తి ఉన్న సూపర్ మార్కెట్ వ్యాపారులకు రెంటల్ బేస్ అగ్రిమెంట్ చేసుకొని సమీకృత మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సురవరం సాహితీ కళాభవన్‌ను ఆయన సందర్శించి అందులో అవసరమైన ఫర్నిచర్స్, ఇతర సదుపాయల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ అధికారి స్వరణ్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, పీఆర్ ఇంజినీర్ మల్లయ్య, అధికారులు ఉన్నారు.

రెండో జత యూనిఫాం పంపిణీ చేయాలి

వనపర్తి టౌన్, జూలై 31: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రెండోజత యూనిఫాం త్వరగా పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి, ఇంజినీర్ అధికారులతో విద్యార్థులకు ఇవ్వాల్సిన రెండో జత యూనిఫాం, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో భాగంగా మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తిచేయాలని, వంద శాతం పనులు పూర్తయిన వాటికి బిల్లులు అందజేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.

రోడ్ల విస్తరణ సమస్యలపై నివేదికలు అందజేయాలి

జిల్లాలోని రోడ్లు, రోడ్ల విస్తరణ సమస్యలు ఉంటే నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో రోడ్లు, భవనాల ఇంజినీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బిజినేపల్లి, హైదరాబాద్, పాన్‌గల్ , పెబ్బేరు రోడ్డు మరమ్మతులు , విస్తరణ పనులకు ఉన్న ఇబ్బందులు , ఆటంకాలపై నివేదిక ఇస్తే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

సీఎం ఉద్యోగుల సభను విజయవంతం చేయాలి

ఇటీవల పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో ఆగస్టు 2న హైదరాబాద్‌లోని లాల్‌బహుదూర్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న అభినందన సభకు జిల్లా నుంచి ఉపాధ్యాయులను తరలించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి డీఈవోను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులు, మండల విద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు 550 మంది ఉన్నారని వారిని సభకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో రోడ్డు భవనాల శాఖ కార్యనిర్వహక శాఖ ఇంజినీర్ దేశ్యానాయక్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, టౌన్‌ప్లాన్ అధికారి ఉన్నారు.

కలెక్టర్‌కు మెమెంటో అందజేత

కొత్తకోట, జూలై 31 : కలెక్టర్ ఆదర్శ్ సురభి ఇటీవల పెండ్లి చేసుకొని కలెక్టరేట్‌కు వచ్చిన సందర్భంగా బుధవారం కొత్తకోట మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ మెమెంటో, పూలబొకె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కౌన్సిలర్లు ఖాజామైనుద్దీన్, పద్మా అయ్యన్న, తిరుపతయ్య, చాంద్ పాషా, వినోద్‌కుమార్, కృష్ణయ్యగౌడ్ ఉన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

ధరూర్, జూలై 31 : రైతులు సాగుకు ముందు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ వ్యవసాయం చేస్తే పంటలు లాభసాటిగా ఉంటాయని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దపాడు గ్రామంలో ఆయన వ్యవసాయ అధికారులతో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు రైతులకు పంటపై తగు సూచనలు అందించాలన్నారు. రైతులు పండించే పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పంట నష్టం వాటిల్లితే నష్టపోకుండా పంటల వివరాలు సంబంధిత అధికారులు నమోదు చేయాలన్నారు. రైతులు తమ పొలాల్లో చిన్నారులను పనులకు పెట్టుకుంటే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పత్తి పంట లాభసాటిగా ఉందా అని రాజు అనే రైతును అడగగా పత్తి పంట ఆరుమాసాలకు ఎకరాకు రెండు లక్షల ఆదాయం వస్తుందని కలెక్టర్‌కు వివరించారు. పర్యటనలో డీఏవో గోవింద్‌నాయక్, ఏవో శ్రీలత, ఏఈవో స్వరూప ఉన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

గద్వాల రూరల్, జూలై 31 : మండలంలోని శెట్టి ఆత్మకూరు గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను బుధవారం కలెక్టర్ సంతోష్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని వేసిన చిత్రాలు, పిల్లల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్‌ను ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల వరకు తెరిచి ఉంచాలన్నారు. పిల్లలకు మూడేండ్ల వరకు బాలామృతం అందించాలన్నారు. మండలానికి ఒకటి చొప్పున అంగన్‌వాడీ భవనాన్ని ఎంపిక చేసుకొని దానికి పెయింటింగ్ వేయించాలన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు కట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారిణి సుధారాణి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు దామోదర్, రాజేశ్, బషీర్, ఉమాదేవి, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ సంతోష్

సమిష్టితో కృషిచేయాలి

గట్టు, జూలై 31 : పత్తి పొలాల్లో బడీడు పిల్లలు పనిచేయకుండా ఉండేందుకు అందరూ సమిష్టితో కృషిచేయాలని ఎంపీడీవో చెన్నయ్య, ఎస్సై కేటీ మల్లేశ్ స్పష్టంచేశారు. బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ఎంపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది సీడ్‌పత్తి పైరపై దృష్టి సారించి బాలకార్మికులను గుర్తించాలన్నారు. ఎంపీవో మహేశ్, ఏపీవో స్వామి, ఎంపీ ఫౌండేషన్ కోఆర్డినేటర్లు సాయికుమార్, సదానందాచారి, పీఎస్‌లు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

సమయానికి రాని బస్సు

గద్వాలటౌన్, జూలై 31 : గద్వాల నుంచి రాయిచూర్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సు బుధవారం సాయంత్రం బస్టాండ్‌కు సమయానికి రాకపోవడంతో పాఠశాలలు, కళాశాలల నుంచి ఇంటికి వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సమయానికి బస్సు రాకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురై అధికారులను నిలదీశారు. అధికారులు స్పందిస్తూ రాయిచూరు వెళ్లే రెండు బస్సుల్లో ఒక బస్సు రిపేరు ఉన్న కారణంగా అరగంట ఆలస్యంగా వస్తుందని చెప్పడంతో విద్యార్థులు సద్దుమణిగారు.

బీజేపీ నేతల ముందస్తు అరెస్ట్

ఖిల్లాఘణపురం, జూలై 31: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలైనా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. బుధవారం అసెంబ్లీ ముట్టడికి బయల్దేరిన బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఈదమ్మ, మండల బీజేపీ అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడ్‌ను ముందస్తు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. అనంతరం సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

చెట్ల కొమ్మలు తొలగింపు

అమరచింత, జూలై 31: పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనున్న చెట్ల కొమ్మలు ఏపుగా పెరగడంతో బుధవారం విద్యుత్‌శాఖ అధికారులు కూలీలతో తొలగించారు. విద్యుత్ స్తంభాల వైర్లపై చెట్టు కొమ్మలు వాలడంతో వర్షం పడిన ప్పుడు వైర్లు తెగిపడే ప్రమాదం ఉందని, రోడ్డువైపు ఒరిగిన చెట్టు కొమ్మలను తొలగిస్తున్నమన్నారు. రోడ్డు పక్కన ఉన్న వ్యాపారులకు ఇబ్బంది రాకుండా మున్సిపల్ సిబ్బందితో తొలగించిన చెట్టు కొమ్మలను డంపింగ్‌యార్డుకు తరలిస్తామని లైన్‌మెన్ రాజు తెలిపారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

కొత్తకోట, జూలై 31 : బ్యాంక్ మేనేజర్లు రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సహించమని ఉమ్మడి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశమై రైతులతో కలిసి మాట్లాడారు.

ముమ్మరంగా యాంటీ లార్వా ఆపరేషన్

పెబ్బేరు, జూలై 31: ప్రస్తుతం జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో జిల్లా లో యాంటీ లార్వా ఆపరేషన్ కొనసాగుతోందని జిల్లా ప్రోగ్రాం అధికారి సాయినాథ్‌రెడ్డి అన్నారు. పెబ్బేరు మండలం శాఖాపురంలో కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాంటీ లార్వా ఆపరేషన్ బృందాలు దోమలు రాకుండా ఇండ్లల్లో పైరిత్రం మందును పిచికారీ చేస్తున్నాయన్నారు. ఇండ్ల బయట ఆబెట్ మందు ద్వారా పాత టైర్లు, కుండీలు, డ్రమ్ములో వృద్ధి చెందుతున్న లార్వాలను నాశనం చేస్తున్నట్లు తెలిపారు. జ్వరాలు సోకినట్లు అనుమానమొస్తే వెంటనే రక్త నమూనాలు సేకరించి, పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్ర శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న జిల్లా ప్రోగ్రాం అధికారి

హాస్టళ్లకు సొంత భవనాన్ని నిర్మించాలి

వపనర్తి టౌన్, జూలై 31: జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ సంక్షేమ అధికారి రామ సుబ్బారెడ్డికి బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది మాట్లాడుతూ.. బీసీ హాస్టల్ విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, నాగవరంలో రేకులతో ఉన్న బీసీ వసతి గృహం వానకాలంలో కారుతుందని, స్థలం, బడ్జెట్ ఉన్నా భవనం నిర్మించకపోవడమేంటని ప్రశ్నించారు. పెద్దమందడిలో నూతన భవనాన్ని నిర్మించాలని జిల్లా కేంద్రంలో జూనియర్ బాలికల కళాశాల వసతి గృహంలోకి విద్యార్థులను తరలించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్, వీరన్ననాయక్, కుమార్ ఉన్నారు.

పట్టణాభివృద్ధే ధ్యేయం

అయిజ, జూలై 31: పట్టణాభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ దేవన్న అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 9 అంశాలపై కౌన్సిల్‌లో సుదీర్ఘంగా చర్చించి, ఆమోదించారు. ప్రధానంగా 2024-25 ఏడాదికిగానూ గ్రీన్ బడ్జెట్ కింద రూ.65.18 లక్షలు, మున్సిపల్ కార్యాలయ పత్రాలు భద్రపర్చేందుకు రెండు అద్దె గదులకు రూ.43,200 చెల్లించుటకు అనుమతి తీసుకున్నట్లు కమిషనర్ సత్యబాబు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ నర్సింహులు, ఏఈ గోపాల్, కౌన్సిలర్లు సురేశ్, నర్సింహులు, ఆంజనేయులు, సువర్ణమ్మ, జులేఖా బేగం, భాగ్యలక్ష్మి, శ్రీరాములు, సరళాపావని, నాగమ్మ, రాణెమ్మ, దేవరాజు, ఉస్సేన్ బీ, కో ఆప్షన్ సభ్యుడు జాకీర్ పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

గోపాల్‌పేట, జూలై 31 : మండలకేంద్రానికి చెందిన మండ్ల శివశంకర్ ఇటీవలే గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ గాంధీ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఆయనను బీఆర్ఎస్ మండల నాయకులు బుధవారం పరామర్శించారు. బీఆర్ఎస్ మండల మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు కర్రోళ్ల స్వప్న రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో కర్రోళ్ల భాస్కర్, గుండ్రాతి రాజేశ్ గౌడ్ ఉన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

పెద్దమందడి, జూలై 31: ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని ఎంపీడీవో సధ్గుణ సూచించారు. మండలంలోని అనకాపల్లి తండాలో కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. డ్రైనేజీ కాలువలు, వాటర్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి , అంగన్‌వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

భీమా రైతుల నీళ్ల కష్టాలు తీర్చాలి

పాన్‌గల్,జూలై 31: భీమా ప్రాజెక్టు కాల్వ పూడిక తొలగించి పాన్‌గల్, వీపనగండ్ల మండలాల రైతుల భీమా నీళ్ల కష్టాలు తీర్చాలని సీపీఐ అనుబంధ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీరాం, నాయకులు కళావతమ్మ ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కేతేపల్లి రైతులతో కలిసి మాట్లాడారు. జమ్మూ, మట్టి పూడిక పేరుక పోవడంతో బుసిరెడ్డిపల్లి, బొల్లిగట్టువరకు మాత్రమే నీళ్లు వస్తున్నాయని, కేతేపల్లి వైపు రావడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పెంటయ్య, చిన్నకుర్మయ్య, పర శురాముడు, రాముడు, పెద్ద లక్ష్మయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మూడు మొబైల్ ఫోన్ల అప్పగింత

వనపర్తి టౌన్, జూలై 31: జిల్లా కేంద్రంలోని పట్టణ ఎస్సై జయన్న బుధవారం రాత్రి మూడు మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించారు. ఎస్సై కథనం ప్రకారం జిల్లాకు చెందిన ముగ్గురు ఖాజా, రఫీక్, సాయికిరణ్‌ల మొబైల్ ఫోన్లు పోవడంతో ప